క్లుప్తంగా

అన్నదానానికి విరాళం



విరాళమిచ్చిన భక్తులను సత్కరించిన అధికారులు

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద ఉచిత అన్న ప్రసాదం నిర్వహణకు విజయవాడకు చెందిన సీ.సామిని రూ.25 వేలు, ముంబైకు చెందిన పాండు రంగ పాటిల్ రూ.11,100 లను విరాళమిచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి శుక్రవారం తెలిపారు. కోరిన కోర్కెలు ఫలించడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వారు మొక్కులు చెల్లించినట్లు చెప్పారు. వీరిని ఆలయ అధికారులు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

మాతమ్మ గుడికి..



విరాళం అందజేస్తున్న విజయభాస్కరరెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని రేణుమాకులపల్లెలో మాతమ్మగుడి నిర్మాణానికి తెట్టుపల్లెకు చెందిన విజయభాస్కరెడ్డి శుక్రవారం రూ.25వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో భాస్కరరెడ్డి, లోకేశ్వరరెడ్డి, జంపాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ కుటుంబానికి పంచ్ ప్రభాకర్ ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

సదుం: మండలంలోని ఉప్పరపల్లెకు చెందిన వలంటీర్ చిరంజీవి(31) అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. ఇది తెలుసుకున్న ఎన్ఆర్ఐ పంచ్ ప్రభాకర్ మృతుడి కుటుంబానికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఈ సొమ్మును శుక్రవారం మృతుని భార్య రాధకు జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప అందజేశారు. ప్రభాకర్‌కు కృతతలు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, ఎంఈఓ శ్రీరాములు, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, యాదవేంద్రరెడ్డి, రమణ, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

35 మందికి కళ్లద్దాలు



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రెడ్డెప్ప

సోమల: మండలంలోని ఇరికిపెంట సచివాలయంలో 35 మందికి జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా కళ్లద్దాలను శుక్రవారం వైద్య సిబ్బందితో కలిసి సర్పంచ్ రెడ్డెప్ప పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ అమరనాథ, వైఎస్సార్ సీపీ నేత సూర్యనారాయణ రెడ్డి, ఏఎస్ఎం మదనిక, పంచాయతీ కార్యదర్శి మేనక, ఆశావర్కర్ గుణవతి పాల్గొన్నారు.

కల్యాణం..కమనీయం



ఆలయంలో నిర్వహిస్తున్న కల్యాణోత్సవం

సదుం: మండలంలోని జోగివారిపల్లె వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీదేవీ, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, అలంకారం, సాయంత్రం స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆలయ భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

కోలాహలంగా క్రిస్మస్ కేరల్స్



బైరెడ్డిపల్లె: స్థానిక సెయింట్ పాల్ ఎఫ్ఎంపీబీ చర్చి క్రైస్తవులు గురువారం రాత్రి పురవీధుల్లో క్రిస్మస్ కేరల్స్ నిర్వహించారు. కీర్తనలు ఆలపిస్తూ, యేసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని చాటారు. చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణతో ఆకట్టుకున్నారు. పాస్టర్లు క్రిస్మస్ సందేశమిచ్చారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

పుంగనూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఆనంద(24) గురువారం రాత్రి మృతి చెందాడు. సీఐ రాఘవరెడ్డి ఆదేశించడంతో శుక్రవారం స్థానిక పోలీసులు కోలారు ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'కార్పొరేట్'కు మిన్నగా ప్రభుత్వ బడులు

- డిజిటల్ విధానంతో విద్యా విప్లవం
- విద్యార్థులు అన్నింటా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నదే సీఎం లక్ష్యం
- ట్యాబ్‌ల పంపిణీలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



భూమిపూజ చేస్తున్న జెడ్పీ చైర్మన్



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, అధికారులు, టీచర్లు

వి.కోట: గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టి, కార్పొరేట్ స్కూళ్ల కంటే మిన్నగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నారని, ఈ దిశగా మంచి ఫలితాలు సైతం వస్తున్నాయని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఖాజీపేట ఉర్దూ ఉన్నత పాఠశాల, పత్రపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ట్యాబ్‌లను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. డిజిటల్ విద్యా విధానంలో విద్యార్థులు అన్నింటా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. గతంలో టీడీపీ పాలనలో చంద్రబాబు విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. గతంలో ఏ పాఠశాలకు వెళ్లినా పాడుబడిన బిల్డింగులు, తరగతి గదులు, విరిగిన కిటికీలు, కనీస మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ప్రస్తుతం జగనన్న పాలనలో ప్రతి ప్రభుత్వ పాఠశాల నాడు–నేడు పథకం కింద అన్ని హంగులు, వసతులతో రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తమీమ్, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్, హెచ్ఎం లత, కమిటీ చైర్‌పర్సన్ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమిపూజ

మండలంలోని ఎస్ బండపల్లె పంచాయతీ బెల్లకుంట, జేటీవంకలో జెడ్పీ నిధులతో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం జెడ్పీ చైర్మన్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ దేవరాజులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోండి

శుక్రవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని కోట నక్కనపల్లెలో వి.కోట బ్రాంచి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖ నిర్వహించిన అన్నదాతఔట్ రీచ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. బ్యాంకుల రాయితీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాఘవ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

పుంగనూరు: పట్టణంలోని లీనార్డ్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, వార్డు కౌన్సిలర్ అర్షద్‌అలీ పంపిణీ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు బైజ్యూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌లు, స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉషారాణి, ఉపాధ్యాయులు వాణిలక్ష్మి, జ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండవీటి నరేష్, మౌల, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కందూరు జెడ్పీ హైస్కూలులో 90 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు పీసీ కమిటీ చైర్మన్ గాలి సురేష్‌తో కలిసి ట్యాబ్‌లను పంపిణీ చేసి ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, సర్పంచ్ బాషా మసూద్, ఉప సర్పంచ్ రామనారాయణ, నాగేంద్ర, హెచ్ఎం నారాయణ రెడ్డి ,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

మల్లానూరులో..

కుప్పం రూరల్: పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కుప్పం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ హెచ్ఎం మురుగేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లానూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టాబ్‌లను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు.







పుంగనూరు: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్, సోమల: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఈశ్వరయ్య, కుప్పం: మల్లానూరులో..

మంత్రి పెద్దిరెడ్డి పర్యటన విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి తదితరులు

- 24న 13 గ్రామ పంచాయతీల్లో పలు ప్రారంభోత్సవాలు

చౌడేపల్లె: ఈనెల 24న ఆదివారం మండలంలోని 13 పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేయనున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులకు సమావేశం నిర్వహించారు. సబ్‌స్టేషన్లు, మినరల్ వాటర్‌ప్లాంట్స్, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలు, బీఎంసీయూ కేంద్రాలను మంత్రి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇటీవల మంజూరైన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కోరారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ సాధిక్, పాల ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లడ్డూరమణ, ఎంపీడీఓ సుధాకర్, డీఈఈలు వెంకటేశ్వర్లు, ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మాధవరాజు, ఎంఈఓ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నక్కబండ అభివృద్ధికి రూ.19 కోట్లు



నక్కబండలో ప్రజలతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్ మనోహర్



పుంగనూరు నుంచి రూ.3 కోట్లతో నక్కబండకు వేస్తున్న సిమెంటు రోడ్డు

- మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా


పుంగనూరు: మున్సిపాలిటిలో నూతనంగా చేరిన నక్కబండ ప్రాంతం అభివృద్ధికి రూ.19 కోట్లు మంజూరైందని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. శుక్రవారం కౌన్సిలర్ మనోహర్‌తో కలసి నక్కబండలో రోడ్డు కల్వర్టు నిర్మాణ భూ సమస్యపై అప్రాంత వాసులతో చర్చించి పరిష్కరించారు. చైర్మన్ మాట్లాడుతూ, మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి సహకారంతో రూ.19కోట్లు మంజూరైందని, నక్కబండలో కాలువలు, వీధులు, రోడ్లతో పాటు పైపు లైన్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంబీటీ రోడ్డు నుంచి నక్కబండకు, అక్కడ నుంచి ఐటీఐ కళాశాల మార్గంలో సుమారు రూ.3 కోట్లతో సీసీ రోడ్డు పనులు పూర్తి కావస్తోందని తెలిపారు. నక్కబండను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు మంత్రి పెద్దిరెడ్డి నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. రెండు నెలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి సుందరమైన వార్డుగా దీనిని తీర్చిదిద్దుతామన్నారు. 20 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగున్నరేళ్లలో చేసినట్లు పేర్కొన్నారు. అధిక జనాభా కలిగిన నక్కబండ ప్రజలు రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డీఈఈ మహేష్, వైఎస్సార్ పీ నాయకులు రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇది పేదల సంక్షేమ రాజ్యం

బైరెడ్డిపల్లె: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో పేదల సంక్షేమ రాజ్యం వచ్చిందని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పేర్కొన్నారు. మండలంలోని కడపనత్తం సచివాలయంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. గత నాలుగేళ్లలో పేదలకు కడపనత్తం సచివాలయ పరిధిలో వివిధ పథకాల రూపేణా ప్రజలకు రూ.24 కోట్ల లబ్ధి చేకూరిందని ఆయన వివరించారు. జెడ్పీటీసీ కేశవులు, సర్పంచులు చంద్రిక, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కార్తీక్, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, వైఎస్సార్ సీపీ నేతలు లక్ష్మీనారాయణ, నారాయణప్ప, రామ్‌రాజ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చౌడేపల్లె: వెంగళపల్లెలో..



బైరెడ్డిపల్లె : కడపనత్తంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ

జగనన్న చేసిన మేలును చాటిచెబుదాం

చౌడేపల్లె: జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ చేసిన మేలు, సంక్షేమాన్ని వివరించి మరో సారి జగనన్నను సీఎం చేయడానికి ఆదరించమని ప్రజలను కోరాలని పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం వెంగళపల్లె సచివాలయంలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రామమూర్తి, సర్పంచ్ నాగరత్న ప్రగతి బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో రూ.28 కోట్లు సంక్షేమ పథకాల రూపేణా ప్రజలు లబ్ధి పొందారన్నారు. సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనర్సయ్య, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్, నేతలు ఓబులేసు, శ్రీనివాసులు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఐటీఐ స్వల్పకాలిక కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

శాంతిపురం: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం (పీఎంకెవీవై 4.0) పథకంలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ స్వల్పకాలిక కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శాంతిపురం ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ నగేష్ చెప్పారు. పది పాసైన, ఐటీసీ మధ్యలో ఆపేసిన 18 నుంచి 45 ఏళ్ల లోపు ఉన్న వారు అర్హులని, ఆసక్తి కలిగిన వారు టెన్త్ ఉత్తీర్ణత సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, రెండు ఫోటోలతో జనవరి 10వ తేదీ లోపు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి రాజ్యలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమశాఖ అధికారిణి

పలమనేరు: వచ్చే ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో సాంఘిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు వంద శాతం ఫలితాలను సాధించాలని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారిణి రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని ఎస్సీ హాస్టళ్లలో పదో తరగతి విద్యార్థులకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆమె ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల రూపురేఖలు నాడు–నేడుతో మారడంతో విద్యార్థులు అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ మార్కులను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం గణితం, సైన్సు, ఆంగ్లం సబ్జెక్టుల నిపుణులు పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ హైమావతి, వివిధ హాస్టళ్ల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ విద్యతో ఉజ్వల భవిత



- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



పలమనేరు : ర్యాలీ నిర్వహిస్తున్న కౌన్సిలర్లు

పలమనేరు: "మీ ఉజ్వల భవిష్యత్తుకు డిజిటల్ విద్య అనే ఆయుధాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాణించాలి..సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని సరికొత్త విజ్ఞాన ప్రపంచం వైపు అడుగులు వేయండి.." అని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, చదువుకు పేదరికం అడ్డురాకూడదనే ఉద్దేశంతో జగనన్న విద్యకు పెట్ట పీట వేశారన్నారు. పలువురు విద్యార్థినులు స్పందించారు. జగన్ మామయ్య పాలనలో స్కూళ్లు, విద్యాబోధన ఎంతో బాగుందని చెప్పారు. అనంతరం ఎంఈఓ లీలారాణి మాట్లాడుతూ, మండలంలోని ఎనిమిదో తరగతి పిల్లలకు 875 ట్యాబ్స్ అందజేస్తున్నామన్నారు. ఇవే కాకుండా 84 ఐఎంపీ ప్యానెళ్లు, 64 స్మార్ట్‌టీవీలను సైతం ప్రభుత్వం అందజేసిందన్నారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, పట్టణ కన్వీనర్ జాఫర్, పార్టీ మండల కన్వీనర్ బాలాజీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు రవి, రహీంఖాన్, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రఘునాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంఈఓ2 బాలసుందరం, హెచ్ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.

క్రీడలతో మనోవికాసం

పలమనేరు: క్రీడలు శారీరక, మనోవికాసానికి ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. ఆడుదాం ఆంధ్రలో భాగంగా ప్రభుత్వం నుంచి అందిన క్రీడాసామగ్రిని స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయా వార్డు అడ్మిన్లకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. 26న నుంచి నిర్వహించే క్రీడా పోటీలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఆయా వార్డుల కౌన్సిలర్లు ఆడుదాం ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ కిరణ్‌కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దయానంద్ గౌడ, కౌన్సిలర్లు నయాజ్, రహీంఖాన్, ఫయాజ్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర' క్రీడా కిట్ల పంపిణీ

రొంపిచెర్ల: 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలకు ప్రభుత్వం మంజూరు చేసిన కిట్లను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ హరినాథరెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, ఎంఈఓ ఇందిర, పీఈటీలు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): ఈనెల 26 మంగళవారం నుంచి నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలపై శుక్రవారం పులిచెర్లలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





రొంపిచెర్ల : క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, పులిచెర్లలో నిర్వహిస్తున్న ర్యాలీ

తప్పిదాలు లేకుండా ఓటర్ల జాబితా

- రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ భాస్కర్



అధికారులతో మాట్లాడుతున్న పోలా భాస్కర్

పులిచెర్ల(కల్లూరు): కొత్తగా తయారు చేస్తున్న ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా చూడాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్, జిల్లా ఎలక్ట్రోరల్ అధికారి పోలా భాస్కర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పులిచెర్లలో పర్యటించారు. ఫారం–6,7ల ద్వారా అందిన క్లైయిమ్‌లకు నోటీసులను సక్రమంగా ఇవ్వాలని బీఎల్ఓలకు సూచించారు. అనంతరం హైస్కూల్లో పోలింగ్ బూత్‌లను, దేవళంపేటలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, తహసీల్దార్లు శేషగిరిరావు, అమర్‌నాథ్, ఎంపీడీఓ రాజశేఖర్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

పీవీ రావుకు ఘన నివాళి



పెద్దపంజాణి : పీవీ.రావు చిత్రపటం ముందు నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

పెద్దపంజాణి: మాల మహానాడు వ్యవస్థాపకుడు పీవీ.రావు వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పీవీ.రావు పోరాడారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మాలలందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి తిప్పయ్య, తిరువలప్ప, రంగప్ప, రామచంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు : పీవీ.రావు వర్ధంతిని పుంగనూరులో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఆర్.అశోక్ నిర్వహించారు. దళితుల అభ్యున్నతి కోసం పీవీ రావు ఐఏఎస్ క్యాడర్ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకుని పేదల కోసం సేవ చేశారని స్మరించారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు పరితపించిన యోధుడని, ఉమ్మడి రాష్ట్రంలోని దళిత సామాజిక వర్గం అభివృద్ధి కోసం పాటుపడ్డారని ప్రస్తుతించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నాగరాజ, భాస్కర్, పరమేష్, రెడ్డెప్ప, రమేష్, శంకర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి





పెద్దపంజాణి : రైతు బజారును ప్రదర్శిస్తున్న దృశ్యం, సదుం: యుగంధర్ బాబును సన్మానిస్తున్న టీచర్లు

పెద్దపంజాణి: శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని తొలిసమ్మ గుడి ఎంపీ యూపీ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు. పిల్లల్లో గణిత భావనలను పెంపొందించుకోవడానికి రైతు బజారు ఎలా ఉంటుందో పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించినట్లు హెచ్ఎం హరిప్రసాద్ తెలిపారు. రైతులు పండించే పంటలు, వాటి ధరలు, కిలోగ్రాములపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు రైతుల జీవన విధానం గురించి తెలియజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినాయక పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో శ్రీనివాస రామానుజన్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు., రామానుజం గణిత శాస్త్రానికి చేసిన సేవలను కీర్తించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని గణిత శాస్త్రంలో రాణించాలని చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. విద్యార్థులకు గణితశాస్త్రంపై పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజని, శ్రావణి, రెడ్డెమ్మ, శైలజ, హరిప్రియ, రేణుక, జ్ఞానజ్యోతి, సౌమ్య, జలజ, జగదీష్, మునిరత్నం, కేశవరెడ్డి, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. హెచ్ఎం నాగరాజరెడ్డి మాట్లాడారు. గణితశాస్త్రంలో రామానుజన్ సేవలను విద్యార్థులకు వివరించారు. గణిత మేళాలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోముశేఖర్, మగ్బూబ్‌సాహెబ్, కళ్యాణ భారతి, మురళి, దేవదానం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించడంతో విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుందని నంజంపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం కుసుమాంబ అన్నారు. శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గణితంపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను విద్యార్థులు తిలకించారు.

సదుంలో..

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి యుగంధర్ బాబు నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం ఆయనను సన్మానించారు. హెచ్ఎం సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు మాట్లాడారు.







చౌడేపల్లె: బహుమతులు అందుకున్న విద్యార్థులతో టీచర్లు, సోమల : నంజంపేటలో.., పుంగనూరు : రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో..